సర్కారు బడులను బలోపేతం చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి
- హైదరాబాద్‌లో అప్పారి వెంకటస్వామి వర్ధంతిసభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజలందరికీ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి పిలుపునిచ్చారు. యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అప్పారి వెంకటస్వామి (ఏవీఎస్) 24వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభ్యుదయ ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించడానికి 16 ఏండ్ల సర్వీసును త్యాగం చేసిన మహనీయుడు వెంకటస్వామి అని అన్నారు. పాతికేండ్లపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి సంఘాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దారని వివరించారు. ఆయన నమ్మిన ఆదర్శాలను జీవితంలో ఆచరించిన గొప్ప దార్శనికుడు ఏవీఎస్ అని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయడమే ఏవీఎస్‌కు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ సమావేశంలో ఎస్టీఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త, రాష్ట్ర కార్యదర్శులు సింహాచలం, వెంకటప్ప, పి మాణిక్ రెడ్డి, కొండలరావు, సీనియర్ నాయకులు కష్ణమూర్తి, నరహరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

VIDYA JYOTHI INSTITUTE OF TECHNOLOGY
AN AUTONOMOUS INSTITUTION
(Accredited by NAAC A+ & NBA, Approved by AICTE, New Delhi, Permanently Affiliated to JNTUH)
Aziznagar Gate, CB Post Chilkur Road, Hyd-75, Ph: 7373637637 www.vjit.ac.in

Advt for the post of Junior Research Fellow under DST-TDP sponsored Project on "High temperature green piezoceramics for Knock Sensors in the automobile industry "Vidya Jyothi Institute of Technology, Hyderabad, invites applications for a Junior Research Fellow. The positionis for a period of 24 Months and is a temporary position.

Eligibility Criteria	:	First class M.Sc. in Physics/Material science
Desirable	:	NET/SET score in relevant area.
Age limit	:	Below 35 years
Fellowship	:	As per norms of DST

How to Apply: The applicants can send their updated CV (with email address and cell phone number), copies of all academic certificates by **27th March 2025**. The Shortlisted candidates will be called for interview and will be informed by email. Kindly mail your resume to **sarahpasalahs@vjit.ac.in** with subject as Application for JRF under DST:TDP scheme.

నవతెలంగాణ-ఉప్పల్

బడా కార్పొరేట్ కాంట్రాక్టర్ల చేతుల్లో
ఇసుక పాలసీ..?

లోపాయికారి ఒప్పందాలు

- సాండ్ బజార్ వాహనాల్లో వర్ లోడ్ దందా
- రోడ్డున పడనున్న లక్షలాది ఇసుక లారీ యజమానులు

ఆన్‌లైన్ ఇసుక విధానం బడా కార్పొరేట్ కాంట్రాక్టర్ల చేతుల్లోకి పోతున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్న ధోరణి కారణమన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. తాము తీసుకొచ్చిన ఇసుక పాలసీ గతం కంటే బాగుందని, ఆదాయం పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. కొంత మంది ఇసుక లారీ యజమానులకు, బడా కాంట్రాక్టర్ల లారీ యజమానులకు వేర్వేరుగా ఇసుకను అందిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సబ్ స్టాక్ యార్డులు పూర్తిగా విఫలమయ్యాయన్న ఆరోపణలతో కాంగ్రెస్ ప్రభుత్వం దాని పేరును సాండ్ బజార్ అని పెట్టింది. అబ్దుల్లాపూర్‌మెట్, బోరంపేట, వట్టినాగులపల్లిలో సాండ్ బజార్లు ఏర్పాటు చేసింది. ఆ సాండ్ బజార్లలో మూసీ పరివాహక ప్రాంతమైన వంగమర్తి మూసీ వాగు ఇసుకను తీసుకొచ్చి రూ.1600కు టన్ను ఇసుకను విక్రయిస్తామని, దానికి రవాణా చార్జీలు అదనంగా చెల్లించాలని ప్రభుత్వం ప్రకటించింది. ఫైన్ సాండ్ (సన్న ఇసుక)కు రూ.1800, రవాణా చార్జీలు అదనంగా చెల్లించాలని నిర్ణయించింది. ఈ ఇసుకను వినియోగదారుడికి ట్రాన్స్‌పోర్ట్ చార్జీలతో, జీఎస్టీ చార్జీలతో కలిపి సుమారు టన్ను దొడ్డు ఇసుక రూ.1800కు, సన్న ఇసుక సుమారు రూ.2000కు ప్రభుత్వం అందిస్తున్నది. కానీ సామాన్య ఇసుక లారీ యజమానులు కాళేశ్వరం, భద్రాచలం, ములుగు జిల్లాల క్వారీల నుంచి ఇసుకను తీసుకొచ్చి నగరంలోని పలు అడ్డాలలో టన్ను దొడ్డు ఇసుక రూ.1600, సన్న ఇసుక రూ.1800కు ఎలాంటి రవాణా చార్జీలూ లేకుండా అందిస్తున్నారు. టీజీఎండీసీ అధికారుల నిర్లక్ష్యంతో కాళేశ్వరం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, కరీంనగర్ క్వారీలలో లోడింగ్ వేగవంతం చేయకపోవడంతో నగరంలో ఇసుక ధరలు అమాంతం పెరుగుతున్నాయి. ప్రభుత్వం లోడింగ్ వేగవంతం చేస్తే నగరంలో దొడ్డు ఇసుక రూ.1500కు, సన్న ఇసుక రూ.1700కు వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.

సాండ్ బజార్ వాహనాలలో ఓవర్ లోడ్ దందా

ఈ విధానంలో సామాన్య ఇసుక లారీ యజమానులకు ఒక న్యాయం, బడా కాంట్రాక్టర్స్ ఆధీనంలో ఉన్న ఇసుక లారీ యజమానులకు మరో న్యాయం అన్నట్టుగా ఉందని విమర్శలు వస్తున్నాయి. ఇసుక లారీ యజమానులు 16 టైర్ల లారీకి ప్రభుత్వానికి 35 టన్నులకు రూ.14,300 చెల్లిస్తున్నారు. 14 టైర్ల లారీకి 33 టన్నులకు రూ.13,300 చెల్లిస్తున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం 16 టైర్ల లారీకి 33 టన్నుల ఇసుకను, 14టైర్ల లారీకి 29 టన్నుల ఇసుకను మాత్రమే అనుమతిస్తున్నది. కానీ సాండ్ బజార్ పేరుతో బడా కాంట్రాక్టర్స్ ఆధీనంలో ఉన్న లారీలకు మాత్రం ఎలాంటి ఆంక్షలూ లేకుండా 16 టైర్ల లారీకి 35 టన్నులు, 14 టైర్ల లారీకి 33 టన్నుల ఓవర్ లోడ్ ఇసుకను అందిస్తున్నారని లారీ యజమానులు అంటున్నారు. కాంట్రాక్టర్ ఆధీనంలో ఉన్న లారీలకు ఓవర్ లోడ్‌ను ఎలా అనుమతిస్తారంటూ సామాన్య ఇసుక లారీ యజమానులు టీజీఎండీసీ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ఉద్యమాలను ఉధృతం చేస్తాం

సీఎం స్వయంగా మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రోజుకు కోటి రూపాయల ఆదాయం మాత్రమే వచ్చేది.. పాసింగ్ విధానం అమలు చేయడంతో రోజుకు రూ.3 కోట్ల ఆదాయం పెరిగిందని చెప్పారు. అంత ఆదాయం వస్తున్నా అధికారులు కార్పొరేట్ కంపెనీలతో లోపాయికారి ఒప్పందం చేసుకొని ఆన్‌లైన్ విధానానికి స్వస్తి పలికే చర్యలు తీసుకోవడం సరికాదు. ప్రభుత్వం దశల వారీగా, ఆన్‌లైన్‌కు స్వస్తి పలుకుతూ బడా కార్పొరేట్ కాంట్రాక్టర్‌లకు అప్పగిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం. దొడ్డు ఇసుకకు రూ.1600, సన్న ఇసుకకు రూ.1800 ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. దీని కంటే తక్కువ ధరలకే తెలంగాణ ఇసుక లారీ యజమానులు నగరంలోని వినియోగదారులకు అందిస్తున్నారు. ప్రభుత్వం ప్రస్తుత విధానాలను ఉప సంహరించుకోకుంటే ఉద్యమిస్తాం.

- సూర్వి రాజ్ గౌడ్
తెలంగాణ ఇసుక లారీ యజమానుల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
లీగల్ డిపార్ట్మెంట్,
నెం.145, సంతోమె హైరోడ్, (3వ అంతస్తు), మైలాపూర్, చెన్నై-600004. ఫోన్: 044-4606 8200.

డిమాండ్ నోటీసు

క్ర.సం.1: **1) శ్రీ మొహమ్మద్ వాసీ,** (రుణగ్రహీత) తండ్రి (లేట్) శ్రీ మొహమ్మద్ అబ్దుల్ వారిస్, **2) శ్రీమతి నెలోఫర్ బేగం, (హామీదారు & తనఖాదారు)** భర్త శ్రీ మొహమ్మద్ వాసీ, **ఇరువురి నివాసం:** 8-1-398/పిఎం/64, దార్-ఉల్-ఖైర్, పారామౌంట్ కాలనీ, టోలిచౌకి, గోల్కొండ,హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్-500008, **3) శ్రీ మొహమ్మద్ ఫయాజ్, (హామీదారు),** శ్రీ మొహమ్మద్ సలేహ్, ఇంటి నెం.18- 937, కో-ఆపరేటివ్ కాలనీ, చోడవరం మండలం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-531 036

విషయం: శ్రీ మొహమ్మద్ వాసీకి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తేది.28.11.2023 నాటి ఒప్పందం నెం.GJWKATF2311260004 కింద ఎంటర్‌ప్రైజ్ రుణం అనుమతించబడింది.

వాయిదాలు చెల్లించని కారణంగా, **శ్రీ మొహమ్మద్ వాసీకు** పొడగించిన రుణం **07.10.2024**న నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకించబడినది మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **06.01.2025**న మీ అందరికి **డిమాండ్ నోటీసు జారీచేసి,** మీ మిగతా బకాయి సంబంధిత నాటికి మొత్తం **రూ.83,62,048/- (రూపాయలు ఎనభైమూడు లక్షల అరవైరెండువేల నలభై ఎనిమిది మాత్రమే)**లను తిరిగిచెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీతో చెల్లించవలసిందిగా కోరుతూ 'అక్నాలెడ్జిమెంట్ డ్యూ'తో 'స్పీడ్ పోస్టు'గా దానిని పంపుట జరిగింది. క్రెడిట్ సౌకర్యాన్ని పొందేందుకు, కింది ఆస్తులు/ఆస్తులకు సంబంధించి క్రియేట్ సెక్యూరిటీ ఇంటెస్ట్ సృష్టించబడింది:

ఆస్తుల షెడ్యూల్: కుకలమెట్ట లక్ష్మీపురం గ్రామం, గతంలో కుకలమెట్ట లక్ష్మీపురం పంచాయతీ, ప్రస్తుతం విజయనగరం మునిసిపాలిటీ మరియు విజయనగరం పశ్చిమ ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా, విజయనగరం జిల్లాలోని ప్లాట్ నెం.56,57,58,59,63,64 &65 ద్వారా కరుచేసిన **1050 చ.గ.ల** ఖాళీ సైట్ మొత్తం భాగం, సర్వే నెం.70-1, 70-2, 71-1, 71-ఏ-2 & 71-2 భాగాలలో ఈ క్రింది విధంగా కొలతలు సరిహద్దులుగా ఉన్నాయి:

ఐటం నెం.01: ప్లాట్ నెం.56 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.57 సైట్, దక్షిణం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.55 సైట్, ఉత్తరం: ప్లాట్ నెం.65 సైట్.

ఐటం నెం.02: ప్లాట్ నెం.57 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం. 58 సైట్, దక్షిణం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.56 సైట్, ఉత్తరం: ప్లాట్ నెం.64 సైట్.

ఐటం నెం.03: ప్లాట్ నెం.58 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం..59 సైట్, దక్షిణం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.57 సైట్, ఉత్తరం: ప్లాట్ నెం.63 సైట్.

ఐటం నెం.04: ప్లాట్ నెం.59 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.60 సైట్, దక్షిణం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.58 సైట్, ఉత్తరం: ప్లాట్ నెం.62 సైట్.

ఐటం నెం.05: ప్లాట్ నెం.63 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.62 సైట్, దక్షిణం: ప్లాట్ నెం.58 సైట్, పడమర: ప్లాట్ నెం. 64 సైట్, ఉత్తరం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు.

ఐటం నెం.06: ప్లాట్ నెం.64 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.63 సైట్, దక్షిణం: ప్లాట్ నెం.57 సైట్, పడమర: ప్లాట్ నెం. 65 సైట్, ఉత్తరం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు,

ఐటం నెం.07: ప్లాట్ నెం.65 కొలతలు: తూర్పు నుండి పడమర: 30 అ.లు లేదా 9.15 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 45 అ.లు లేదా 13.72 మీటర్లు, **మొత్తం 150 చదరపు గజాలు లేదా 125.420 చదరపు మీటర్లు.** సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.64సైటు, దక్షిణం: ప్లాట్ నెం.56 సైటు, పడమర: ప్లాట్ నెం.66 సైటు, ఉత్తరం: 30 అ.ల వెడల్పు లేఅవుట్ రోడ్డు.

క్ర.సం.2: **1) శ్రీమతి బారతి పోలాకి, (రుణగ్రహీత & తనఖాదారు)** భర్త శ్రీ పోలాకి ఆదిత్య ప్రసాద్, ఇ.నెం.2-59, బూరాడ పేట మెయిన్ స్ట్రీట్, రాజాం మండలం, బొమ్మినాయుడు వలస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532 127, **2) శ్రీ పోలాకి ఆదిత్య ప్రసాద్ (హామీదారు),** తండ్రి లేట్ శ్రీ రాజారావు, ఇ.నెం. 1 - 42, బూరాడపేట మెయిన్ స్ట్రీట్, రాజంమండలం, బొమ్మినాయుడు వలస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532 127, **3) శ్రీ తామడ శ్రీకాంత్, (హామీదారు),** తండ్రి లేట్ శ్రీ తమడ అనంత రావు, ప్లాట్ నెం.133/5/ఏ, ఫ్లాట్ నెం.502, స్నిగ్ధ రెసిడెన్సీ, ఏ-బ్లాక్, శ్రీ రామ్ నగర్ కాలనీ, ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర, కొండాపూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500084.

విషయం: శ్రీమతి బారతి పోలాకికి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తేది.27.09.2023 నాటి ఒప్పందం నెం.VZGRMTF2309270001 కింద ఎంటర్‌ప్రైజ్ రుణం అనుమతించబడింది.

వాయిదాలు చెల్లించని కారణంగా, **శ్రీమతి బారతి పోలాకికు** పొడగించిన రుణం **09.05.2024**న నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకించబడినది మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద **09.05.2024**న మీ అందరికి **డిమాండ్ నోటీసు జారీచేసి,** మీ మిగతా బకాయి సంబంధిత నాటికి మొత్తం **రూ.36,22,359/- (రూపాయలు ముప్పైఆరులక్షల ఇరవైరెండువేల మూడువందల యాభై తొమ్మిది మాత్రమే)**లను తిరిగిచెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీతో చెల్లించవలసిందిగా కోరుతూ 'అక్నాలెడ్జిమెంట్ డ్యూ'తో 'స్పీడ్ పోస్టు'గా దానిని పంపుట జరిగింది. క్రెడిట్ సౌకర్యాన్ని పొందేందుకు, కింది ఆస్తులు/ఆస్తులకు సంబంధించి క్రియేట్ సెక్యూరిటీ ఇంటెస్ట్ సృష్టించబడింది:

ఆస్తుల షెడ్యూల్: శ్రీకాకుళం జిల్లా, రాజాం ఉప జిల్లా, రేగిడి అమదలవలస మండలం, బురాడ గ్రామ పంచాయతీ మరియు గ్రామం, బురాడ జంక్షన్, సర్వే నెం.108/19-బి-1 ద్వారా కవరుచేసిన దీని విస్తీర్ణం ఎక 0.05 1/2 సెంట్లు లేదా 266.2 చ.గజల ఖాళీ స్థలం. దీని సరిహద్దులుగా: తూర్పు: పోలాకి దుర్గా గణపతి (శ్రీనివాస రావు యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయతీ సిసి రోడ్డు, పడమర: పోలాకి అర్జున నాయుడు ఆర్‌సిసి బిల్డింగ్, ఉత్తరం: బురాడ నుండి వంగరకు వెళ్లె ఆర్&బి రోడ్డు.

మేము ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజుల్లోగా (అరవై రోజుల్లోపు) చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు వర్తించు చార్జీలతోసహా పై పేర్కొన్నట్లుగా బకాయి మొత్తాలను చెల్లింపలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద కల్పించిన సెక్యూరు అసెట్స్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యొక్క మా హక్కులను వినియోగిస్తాము.

సర్పేసి చట్టంలోని సెక్షన్ 13(8) యొక్క నియమాలు& దాని క్రింద రూపొందించిన రూల్స్‌పై మీ హక్కులు లేదా సెక్యూరిటీస్‌ను విడిపించుకొను లావాదేవీలు పై మీరు దృష్టిసారించగలరు.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద దయచేసి గమనించండి: ఈ నోటీసు స్వీకరణ తరువాత ఈమరు కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌లోని ఏదేని (సాధారణ వ్యాపారంలో కాకుండా) అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా బదిలీచేయలేరు.

సదరు చట్టం క్రింద ఇవ్వబడినట్లుగా చట్టబద్ధ ఇంజక్షన్/రిస్ట్రెయిన్ లో ఏవేని ఉల్లంఘన జరిగిన విషయంలో శిక్షకు గురౌతారని మీ దృష్టికి తేవడమైనది.

ప్రదేశం : చెన్నై
తేది: 22.03.2025
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచ్ చిరునామా : దోర్ నెం.1-34, అల్వాస్‌గూడ గ్రామం, సరూర్‌నగర్ (మం.), రంగారెడ్డి, తెలంగాణ-500058.
Email: br0689@sib.co.in

బ్యాంక్ వద్ద తనఖాపెట్టిన బంగారం వేలం కొరకు

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లియర్ చేయాలని కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమయ్యారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారులు "ఏదైతే ఉన్నదో అదే ప్రాతిపదికన" & "అక్కడ ఏదైనా ప్రాతిపదికన" & "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. రుణగ్రహీత కొరకొప్పుల కృష్ణాగౌడ్, **ఖాతా నెంబర్ : 068965300001944**4 కొరకు **27.03.2025**న మ.12.00గం.ల నుండి సా.03.00గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
మరింత సమాచారం కోసం ఆక్షన్ ట్రైగర్‌ను 6352632523 వద్ద సంప్రదించగలరు.
సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వెటరినరీ సెక్షన్, కూకట్‌పల్లి జోన్, జిహెచ్ఎంసి
టెండర్ ప్రకటన
WWW.eprocurement.Telangana.gov.in ద్వారా ఆన్‌లైన్ టెండర్‌ను ఆహ్వానిస్తున్నాం., డిప్యూటీ డైరెక్టర్ (వెటరినరీ సెక్షన్) ద్వారా, కూకట్‌పల్లి జోన్, జిహెచ్ఎంసి, ఇక్కడ పేర్కొంటున్న పనులు/సర్వీస్ కొరకు, 2025-2026 ఏడాది కొరకు. **క్ర.సం. 1.నిట్ నెంబర్లు 04/VET/KPZ/ GHMC/2025 పని యొక్క పేరు** కూకట్‌పల్లి జోన్ యొక్క జూరిస్‌డిక్షన్‌లో మృత జంతువుల తరలింపు మరియు సరైన పారవేత యొక్క కాంట్రాక్ట్ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్, జిహెచ్ఎంసి, 2025-2026 ఏడాది కొరకు. **మొత్తం (రూ.లలో)** రూ. 26,39,696/- **మొత్తం** రూ. 26,39,696/- **తేది & సమయం** 22-03-2025 మ.01.00 గం. నుంచి 29-06-2025 మ.01.00 గం. వరకు **అధికారి పేరు & చిరునామా, సెల్ నెం.** డా॥ జి.వెంకటేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ (ఐసీ), వెటరినరీ సెక్షన్, కూకట్‌పల్లి జోన్, జిహెచ్ఎంసి, మొబైల్ నెం : 8125971021.
సం/- డిప్యూటీ డైరెక్టర్ (ఐసీ),
DIPR R.O.No.11904-PP/CL/ADVT/1/2024-25, Dt:21.03.2025

తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ-ధర్మాదాయ శాఖ
శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాస్థానము
అమ్మపల్లి, నర్సంపేట గ్రా. శంషాబాద్ మం., రంగారెడ్డి జిల్లా.
Lr.No.SSRCSD/2025 **సీల్డ్ టెండరు ప్రకటన** తేది: 21-03-2025
ఇందు మూలముగా సమస్త గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు దేవస్థానమునకు ఈ క్రింద పేర్కొన్న అంశముల సరఫరా, నిర్వహణ నిమిత్తము తక్కువ ధర కోట్ చేయు విధానములో తేది : 02-04-2025, బుధవారము రోజున ఉ॥ 10.00 గం॥లకు సీల్డ్ టెండర్ ప్రక్రియ నిర్వహించబడును. అంశములు : 1) రోజువారి పూల దండలు సరఫరా, 2) దేవాలయములో ఉత్సవములు సందర్భంగా పూల అలంకరణ.3) విద్యుత్ దీపలంకరణ,4) తాత్కాలిక క్యూలైన్ ఏర్పాటు,5) టెంట్ హౌజ్ సామగ్రి సరఫరా, ఆసక్తి కలవారు ఇట్టి సీల్డ్ టెండరు ప్రక్రియలో పాల్గొనవలసినదిగా కోరనైనది. ప్రతి అంశమునకు రూ.2000/- ధరావత్తు చెల్లించాలి. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయములో సంప్రదించగలరు.
సం/- అనువంశిక ధర్మకర్త
సం/- కార్యనిర్వహణాధికారి
DIPR R.O.No.11910-PP/CL/ADVT/1/2024-25, Dt:21.03.2025

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు మెయింటెనెన్స్ వర్క్
దిగువ పేర్కొన్న సంతకందారు ఎన్ఐటి నెం.41/ఇ-7(4ఇ)/సిఆర్‌డి/జిహెచ్ఎంసి/2024-25 ప్రకారం క్ర.సం.1 నుంచి 2 పనుల నిర్వహణ నిమిత్తం రూ.7.15లక్షల అంచనా వ్యయంతో పనులను చేపట్టాల్సి ఉంటుంది. బిడ్లను 22-03-2025 తేదీన మ.గం.2-00 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి మరియు బిడ్ల స్వీకరణకు చివరి తేది:25-03-2025, మ.గం.2-00 వరకు. సంబంధిత అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ జి.ఏకాంబరం, ఇఇ (ఎఫ్ఎస్), సంతోష్ నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, మస్జిద్ గ్రౌండ్, దరాబ్ గంజ్ కాలనీ, సంతోష్‌నగర్, హైదరాబాద్, సెల్ నెంబర్:7673951166.పూర్తి వివరాల కోసం దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ యొక్క వెబ్‌సైట్ @www.tender.telangana.gov.in వద్ద సందర్శించగలరు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
DIPR R.O.No.11956-PP/CL/ADVT/1/2024-25, Dt:21.03.2025

ఒకే వేదికపైకి రేవంత్, కేటీఆర్

- నేడు చెన్నైలో డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల సదస్సు
- స్టాలిన్ అధ్యక్షతన జరిగే సదస్సులో పాల్గొననున్న ఇద్దరు నేతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు ఒకే వేదికను పంచుకోనున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ త్వరలో చేపట్టనున్న డీ లిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై చర్చించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన శనివారం చెన్నైలో సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు రాష్ట్రం నుంచి అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్‌ను ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రేవంత్, కేటీఆర్ వేర్వేరుగా చెన్నై బయలుదేరి వెళ్లారు. డీలిమిటేషన్ విధానం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని బలహీనపరుస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జనాభా నియంత్రణను ఖచ్చితంగా పాటించి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తమకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయా రాష్ట్రాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో చెన్నైలో నిర్వహించనున్న సదస్సులో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణను ప్రకటించే అవకాశం ఉంది. ఈ సదస్సులో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు పాల్గొననున్నారు.

సమావేశ వివరాలు ఇలా...

శనివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చెన్నై గిండిలోని ఐటీసీ కాకతీయ చోళ హోటల్లో డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల సదస్సు జరగనుంది. అనంతరం తమిళనాడు, పంజాబ్, కేరళ ముఖ